# మహిళలకు ఇబ్బందుల్లేకుండా చూడాలి

■ నిర్మల్ కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్




ఆర్టీసీ బస్టాండ్‌లో ప్రయాణికులతో మాట్లాడుతున్న కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్

నిర్మల్ అర్బన్, డిసెంబర్ 12 : తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన మహాలక్ష్మి పథకం ద్వారా ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించే మహిళలకు ఎలాంటి ఇబ్బందుల్లేకుండా ఆర్టీసీ అధికారులు సిబ్బంది చర్యలు తీసుకోవాలని నిర్మల్ కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్ సూచించారు. మంగళవారం నిర్మల్‌లోని ఆర్టీసీ బస్టాండ్‌లో మహిళల ప్రయాణ సౌకర్యాలను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా మహిళలు ఆహ్లాదకరమైన వాతావరణంలో ప్రయాణించేలా సహకరించాలని డీఎం ప్రతిమా రెడ్డికి సూచించారు. అనంతరం ధర్మసాగర్, వైకుంఠధామం పరిశీలించారు. ధర్మసాగర్ చెరువు దగ్గర నిర్మించే సీవరేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్ స్థలాన్ని బైల్ బజార్ వద్ద నిర్మిస్తున్న శ్మశాన వాటిక పనులను పరిశీలించారు. త్వరగా పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. సిద్దాపూర్‌లో నర్సరీ, వాటర్ హెడ్ వర్క్ పనులను పరిశీలించారు. డంప్ యార్డు పరిశీలించి త్వరగా బయోమైనింగ్ పనులను చేపట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సీవీఎన్ రాజు, డీఈ సంతోష్, ఏఈలు వినయ్, హరిభువన్, టీపీవో సుమలత, శానిటరీ ఇన్‌స్పెక్టర్ దేవిదాస్ తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులు పరిశీలించిన డిప్యూటీ సీఈవో

సోన్, డిసెంబర్ 12 : సోన్ మండలంలోని ఆయా గ్రామాల్లో చేపడుతున్న ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలను జడ్పీ డిప్యూటీ సీఈవో శంకర్ మంగళవారం పరిశీలించారు. నర్సరీల నిర్వాహణ, పల్లె ప్రకృతివనంలో మొక్కల భద్రత, పచ్చదనం, పరిశుభ్రతపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. సోన్‌తో పాటు వివిధ గ్రామాల్లో పర్యటించి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ మోహన్‌రెడ్డి, ఎంపీవో కలీం, తదితరులు పాల్గొన్నారు.




నర్సరీని పరిశీలిస్తున్న జడ్పీ డిప్యూటీ సీఈవో శంకర్

## మధ్యాహ్న భోజనానికి చేయూత



విద్యార్థులకు పేట్లను అందిస్తున్న సభ్యులు

సోన్, డిసెంబర్ 12 : సోన్ మండలం జాఫ్రాపూర్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు మధ్యాహ్న భోజనం కోసం విద్యార్థులకు ప్లేట్లు, గ్లాసులను అందించారు. రూ. 10 వేల విలువ చేసే వీటిని హెచ్‌ఎం తొడి శెట్టి పరమేశ్వర్ మంగళవారం విద్యార్థులకు పంపి ణీ చేశారు. ఉపాధ్యా యులు నగేశ్‌కుమార్, ముత్తన్న, అనిత, విజయ మాల, మసియొద్దీన్, విజయలక్ష్మి, తదితరులున్నారు.

## నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు



స్లాట్ బుకింగ్ పత్రాన్ని అందిస్తున్న ఎస్ఐ దేవేందర్

నిర్మల్ అర్బన్, డిసెంబర్ 12: వాహనదారులు వాహన నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని ట్రాఫిక్ ఎస్ఐ రావుల దేవేందర్ పేర్కొన్నారు. మంగళవారం పోలీసులు స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. రిజిస్ట్రేషన్ లేకుండా తిరుగుతున్న 50 వాహనాలను పట్టుకున్నారు. ట్రాఫిక్ పోలీస్ స్టేష న్‌లో కౌన్సెలింగ్ నిర్వహించారు. ట్రాఫిక్ ఎస్ఐ రాజశేఖర్, ఏఎస్ఐ వర్మ పాల్గొన్నారు.

## నిర్మల్ లో డ్రైడే



నిల్వ ఉన్న నీటిని పారబోయిస్తున్న సిబ్బంది

నిర్మల్ చైన్‌గేట్, డిసెంబర్ 12 : నిర్మల్‌లోని ఏఎన్‌రెడ్డి కాలనీతో పాటు పలు వార్డుల్లో మంగళవారం డ్రైడే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇండ్లల్లో నీటి కుండీల్లో ఉన్న నీటిని పారబోయించారు. దోమలు వ్యాప్తి చెందకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వైద్య సిబ్బంది సూచించారు. సీజనల్ వ్యాధుల నియంత్రణపై అవగాహన కల్పించారు.

### దరఖాస్తుల స్వీకరణ

నిర్మల్ టౌన్, డిసెంబర్ 12 : నిర్మల్ జిల్లాలో మైనార్టీ సంక్షేమశాఖ ఆధ్వర్యంతో క్రిస్మస్ పండుగ నేపథ్యంలో సేవాభావంతో పనిచేస్తున్న వారి నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు జిల్లా అధికారి మోహన్ సింగ్ తెలిపారు. విద్య, వైద్య, సామాజిక, సాహిత్య, కళా రంగంలో సేవా చేస్తున్న వారు ఈ నెల 15 లోగా పూర్తివివరాలతో దరఖాస్తు చేసు కోవాలని సూచించారు. వారికి ప్రతిభ ఆధారంగా ప్రోత్సాహం అందిస్తున్నామన్నారు.

### విద్యార్థుల్లో పఠణ నైపుణ్యాలను పెంపొందించాలి



విద్యార్థులతో మాట్లాడుతున్న నోడల్ అధికారి

లక్ష్మణచాంద, డిసెంబర్ 12 : విద్యార్థుల్లో పఠణ నైపుణ్యాలను పెంపొందించాలని నోడల్ అధికారి అశోక్ వర్మ పేర్కొన్నారు. మంగళవారం కనకాపూర్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల పఠన సామర్థ్యాలను ఆయన పరిశీలించారు. వివిధ అంశాల్లో విద్యార్థుల ప్రతిభను పరిశీ లించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులకు అవసరమైన సూచనలు అందించారు. ఉపాధ్యాయుల డైరీలను పరిశీలించారు. విద్యార్థుల మూల్యాంకనాన్ని పరిశీలించారు. ప్రధానోపాధ్యాయుడు, సీఆర్పీ సుధాకర్ పాల్గొన్నారు.

### ఓడి బియ్యం లెక్కింపు

బాసర, డిసెంబర్ 12 : బాసర సరస్వతీ అమ్మ వారికి భక్తులు సమర్పించిన ఓడి బియ్యం కానుకలను మంగళవారం లెక్కించారు. ఈ లెక్కింపులో ఓడి బియ్యం 52 క్వింటాళ్ల 30 కిలోలు, ఎండు కొబ్బరి 218 కిలోలు, బరడి పోకలు 20.5 కిలోలు, బాదం 15 కిలోలు, ఖర్జూర పండ్లు 41 కిలోలు, వీటిన ద్వారా ఆలయానికి రూ. 70,878 ఆదాయం సమకూరినట్లు అధికారులు తెలిపారు.

# మంచి ఫలితాలు సాధించాలి

■ డీఈవో రవీందర్‌రెడ్డి



మాట్లాడుతున్న డీఈవో రవీందర్‌రెడ్డి

సోన్, డిసెంబర్ 12 : పాఠశాలలో చదువుతున్న పిల్లలకు ప్రతిరోజూ రీడింగ్ క్లాసులు నిర్వహించి మంచి ఫలితాలు సాధించేలా కృషి చేయాలని జిల్లా విద్యాశాఖాధికారి రవీందర్‌రెడ్డి సూచించారు. మంగళవారం నిర్మల్ మండలం వెంగ్వాపేట్ జడ్పీహెచ్‌ఎస్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన స్కూల్ కాంప్లెక్స్ సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులు పాఠ్యాంశాలను సకాలంలో పూర్తి చేయాలన్నారు. స్కూల్ కాంప్లెక్స్ సమావేశంలో చర్చించి కార్యాచరణతో ముందుకెళ్లాలన్నారు. అభ్యాసన దీపికల వినియోగంపై విద్యార్థుల్లో ఆసక్తి పెంచాలన్నారు. అకాడమిక్ చదువులను పూర్తి చేయాలని తెలిపారు. పరీక్షల నిర్వాహణ ధికారి పద్మ, మానిటరింగ్ అధికారి నర్సయ్య, హెచ్‌ఎం గజ్జారాం, ఉపాధ్యా యులు వెంకటేశ్వర్లు, రవి, నాగలక్ష్మి పాల్గొన్నారు.

### గుర్తుతెలియని మహిళ మృతదేహం లభ్యం

బాసర, డిసెంబర్ 12 : మండల కేంద్రం బాసరలోని గోదావరి వద్ద రైల్వేబ్రిడ్జిపై గుర్తు తెలియని మహిళ మృతదేహం లభ్యమైనట్లు బాసర ఎస్ఐ గణేశ్ తెలిపారు. సుమారు 55 నుంచి 60 ఏళ్ల లోపు వయస్సు ఉంటుందని ఎవరికైనా ఆచూకీ తెలిస్తే 8712659540 నంబర్‌లో సంప్రదించాలని కోరారు.

## దివ్యాంగులకు ఆటల పోటీలు

నిర్మల్ చైన్‌గేట్, డిసెంబర్ 12: అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని దివ్యాంగులకు ఆటల పోటీలు నిర్వహిస్తున్నట్లు జిల్లా సంక్షేమ అధికారి ఎర్రపత్తి రమేశ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని దివ్యాంగులందరికీ జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ మినీస్టేడియంలో ఈ నెల 15న ఉదయం 9 గంటలకు ఆటల పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆసక్తి గల దివ్యాంగులు హాజరు కావాలన్నారు. జూనియర్స్ (10-16) సం.లు సీనియర్స్(17-35) సం.లు విభాగాల్లో ఆటల పోటీలు ఉంటాయని తెలిపారు. అంధులకు రన్నింగ్, షాట్‌పుట్, చెస్, బధిరులకు రన్నింగ్, షాట్‌పుట్, క్యారమ్, చెస్, శారీరక వైకల్యం ఉన్న వారికి రన్నింగ్, షాట్‌పుట్, క్యారమ్, చెస్, జావెలిన్‌త్రో, వీల్ చైర్, ట్రై సైకిల్ రేస్, క్యారమ్, బుద్ధిమాంద్యం ఉన్న వారికి రన్నింగ్, చెస్, షాట్‌పుట్, క్యారమ్ పోటీలు ఉంటాయ న్నారు. పోటీలలో పాల్గొనే దివ్యాంగులు ఆధార్‌కార్డు, సదరమ్ ధ్రువీకరణ పత్రాలు వెంట తెచ్చుకోవాలన్నారు. ఇతర వివరాలకు జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయంలో సంప్రదించాలని కోరారు.

## సెల్ ఫోన్ చోరీ కేసులో నిందితుడికి మూడు నెలల జైలు

నిర్మల్ చైన్‌గేట్, డిసెంబర్ 12 : సెల్‌ఫోన్ చోరీ కేసులో నిందితుడికి మూడు నెలల సాధారణ జైలు శిక్ష పడినట్లు కోర్టుల సమన్వయ అధికారి సక్రియా నాయక్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల మేరకు.. నిర్మల్ పట్టణంలోని గాజులపేటలకు చెందిన మోయెత రాజేందర్ (21) మద్యానికి అలవాటై జల్సాగా తిరుగుతుండేవాడు. దొంగతనం చేసి డబ్బులు సంపాదించాలనే ఉద్దేశంతో 28 ఏప్రిల్ 2015లో నిర్మల్ బస్టాండ్‌లో జుక్కర్ బాలాజీ, ఇర్గదిండ్ల భాగవ్వ నుంచి రూ. 3 వేలు విలువ చేసే సెల్‌ఫోన్లు చోరీ చేశాడు. బాలాజీ పోలీస్‌స్టేషన్లో ఫిర్యాదు చేయగా అప్పటి ఎస్ఐ బీ సునీల్ కుమార్ కేసు నమోదు చేసి నిందితుడిని కోర్టులో హాజరు పరిచాడు. ఏపీపీవో జీ రామకృష్ణ కోర్టులో సాక్షులను ప్రవేశపెట్టగా నేరం రుజువైంది. నిందితుడికి నిర్మల్ ప్రథమ శ్రేణి న్యాయమూర్తి ఆర్ అజయ్‌కుమార్ మూడు నెలల సాధారణ జైలు శిక్ష విధిస్తున్నట్లు తీర్పు వెల్లడించారు.

### బస్టాండ్ ఆవరణలో అగ్ని ప్రమాదం

నిర్మల్ అర్బన్, డిసెంబర్ 12 : నిర్మల్ ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో మంగళవారం రాత్రి అగ్ని ప్రమాదం జరిగింది. ఓ బేకరి, రెండు పండ్ల దుకాణాలు దగ్ధమయ్యాయి. ఘటనలో ఎవరికీ ఎలాంటి ప్రమాదం సంభవించలేదు. సుమారు రూ.3లక్షల ఆస్తినష్టం సంభవించినట్లు అగ్నిమాపక శాఖ అధికారులు తెలిపారు. ప్రమాద విషయం తెలియగానే హుటాహుటిన అక్కడికి వెళ్లి మంటలను ఆర్పి వేశారు.